# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..



98663667



ప్రజాపాలనలో ప్రజా సంక్షేమం : సర్పంచ్ పెద్ది | 2



సంపుటి : 01 | సంచిక : 320 | వరంగల్ | బుధవారం, 30 సెప్టెంబర్ 2026 | పేజీలు : 02


# మహిళా శక్తికి ఐలమ్మ స్ఫూర్తిదాయకం

- చాకలి ఐలమ్మ మన నియోజకవర్గంలో పుట్టడం మనందరి గర్వకారణం
- ఆమె పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించాలి
- గంట్లకుంటలో ఐలమ్మ విగ్రహావిష్కరణ
- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రాజేందర్ రెడ్డి



**పాలకుర్తి వాణి, పెద్దవంగర :** తెలంగాణ సాయుధ రైతంగా పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని భావితరాలకు ఐలమ్మ ఆదర్శంగా నిలుస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేంద ర్రెడ్డి అన్నారు. తెలంగాణ వీరనారి, ధైర్యసాహసాలకు ప్రతీక అయిన చాకలి ఐలమ్మ పాలకుర్తి నియోజకవర్గం లో జన్మించడం నియోజకవర్గ ప్రజలందరికీ గర్వకారణ మని పేర్కొన్నారు.పెద్దవంగర మండలం గంట్లకుంట గ్రామంలో ఏర్పాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రాజేందర్ రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో చాకలి ఐలమ్మ కి ప్రత్యేక స్థానం ఉందన్నారు. అణచివేత, అన్యాయానికి వ్యతిరేకంగా ధైర్యంగా నిలబడి, ఆత్మగౌరవం కోసం పోరాడిన వీరనారి ఐలమ్మ అని కొనియాడారు. చాకలి ఐలమ్మ మన పాలకుర్తి నియోజకవర్గంలో పుట్టడం మనందరి గర్వకారణమని, ఆమె చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సామాన్య కుటుంబంలో జన్మించినప్పటికీ అసామాన్యమైన ధైర్యంతో ఐలమ్మ సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహిళా శక్తికి, ఆత్మగౌరవానికి, సామాజిక న్యాయానికి ఆమె జీవితం ఒక గొప్ప ఉదాహరణ అన్నారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ చాకలి ఐలమ్మ గారు ఒక వర్గానికే పరిమితమైన నాయకురాలు కాదని, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహనీయురాలని అన్నారు. తన హక్కుల కోసం, అణగారిన ప్రజల కోసం ఆమె చూపిన తెగువ, ధైర్యం ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు. మన నియోజకవర్గ నేలపై జన్మించిన ఐలమ్మ చరిత్ర మనకు గర్వకారణమే కాకుండా ఒక బాధ్యతను కూడా గుర్తుచేస్తుందని ఝాన్సీ అన్నారు. ఆమె పోరాట స్ఫూర్తిని యువతకు, మహిళలకు తెలియజేసి సామాజిక న్యాయం, సమానత్వం కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గంట్లకుంటలో ఏర్పాటు చేసిన ఐలమ్మ గారి విగ్రహం కేవలం విగ్రహంగా కాకుండా ఆత్మగౌరవానికి, మహిళా ధైర్యానికి, అన్యాయాన్ని ఎదిరించే పోరాట స్ఫూర్తికి ప్రతీకగా నిలవాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు చాకలి ఐలమ్మ వారసురాలు చిట్యాల శ్వేతా, స్థానిక సర్పంచ్ పాయిలి యకలక్ష్మి సోమన్న, మండల అధ్యక్షులు రంగు మురళి, వట్టే జనయ్య యాదవ్, కొండ్రాతి శ్రీనాథ్, కొమురుమల్లు, యకయ్య, ఉమచందర్, శ్రీకాంత్, మాజీ గీత కార్మిక కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవి గౌడ్, డా. కూరపాటి రమేష్, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, చైతన్య రజక సంఘం నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.





















# రెడ్ క్రాస్ అభివృద్ధికి కలిసి పని చేయండి

**కలెక్టర్ సందీప్ కుమార్ జా**

**పాలకుర్తి వాణి, జనగామ :** జనగామ జిల్లాలో రెడ్ క్రాస్ సంస్థ అభివృద్ధికి కలిసి పనిచేయాలని జనగామ జిల్లా కలెక్టర్ నూతనంగా ఎన్నికైన మేనేజింగ్ కమిటీ సభ్యులకు సూచించారు. నూతనంగా ఎన్నికయిన కమిటి సభ్యులు జిల్లా ప్రెసిడెంట్ గా వ్యవహరిస్తున్న కలెక్టర్ సందీప్ కుమార్ జా ను కలెక్టర్ కార్యాలయంలో కలిసిన సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పై సూచన చేశారు. ఆఫీస్ బేరర్స్ పరిచయం చేసుకుంటున్న క్రమంలో మూడవ సారి చైర్మన్ గా ఎన్నికైన డా. లవకుమార్ రెడ్డిని అభినందిస్తూ జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ నీ బలోపేతం చేయాలని అన్నారు. జనగామ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కి 15 మంది మేనేజింగ్ కమిటీ సభ్యులు ఎన్నిక కావాలి ఇందుకోసం 17 మంది సభ్యులు నామినేషన్ పత్రాలు ఎన్నికల అధికారి ఘనపూర్ స్టేషన్ రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్. కిరణ్ ప్రకాశ్ కు మర్పించారు. ఏకగ్రీవం కావడానికి అనుగుణంగా కన్న పరశురాములు, కృష్ణజీవన్ బజాజ్ లు పోటీ నుండి ఉపసంహరించు కోవడంతో మేనేజింగ్ కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించి వెంటనే ఆఫీసు బేరర్స్ ఎన్నిక నిర్వహించి పూర్తి స్థాయి కార్యవర్గాన్ని ఎన్నికల అధికారి ప్రకటించారు. జిల్లా కలెక్టర్ ప్రెసిడెంట్ గా వ్యవహరించే ఈ కార్యవర్గంలో చైర్మన్ గా డా. డి. లవకుమార్ రెడ్డి, వైస్ చైర్మన్ గా ఇ. ప్రభాకర్ రెడ్డి, కోశాధికారి గా గాదె క్యాథరిన్, రాష్ట్ర ఎం సి. సభ్యునిగా దొంతుల శేఖర్, మేనేజింగ్ కమిటీ సభ్యులుగా మేకపోతుల ఆంజనేయులు గౌడ్, వేమల్ల నరసింహ రెడ్డి, ఎస్. శివరాజ్ యాదవ్, సిహెచ్ సురేందర్ రెడ్డి, డా. పి. సత్యం, బి. రజినీ, జైన రమేశ్, పప్పు వెంకట్ రెడ్డి, పి. శ్రీనివాస్, పేర్వారం ప్రభాకర్, డా. ఏ. హేమంత్ రాజ్, ఎన్నికయ్యారు.



# బీజేపీ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం

**పాలకుర్తి వాణి, జనగామ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం, రైతుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ జనగామ పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం బీజేపీ జనగామ పట్టణ అధ్యక్షులు బొమ్మకంటి అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించగా, ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజ్ యాదవ్ పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా శివరాజ్ యాదవ్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని, రైతులకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేయడం సరికాదని అన్నారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం బీజేపీ ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు హరిష్ యాదవ్, బీజేవైఎం రాష్ట నాయకుల దడిగే రవి, జిల్లా నాయకుల రాజు, రత్తర్ సింగ్ కుమార్, చందు, అనిల్, రాష్ట్ర, జిల్లా, పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 2న నల్ల నర్సింహులు శత జయంతి

పాలకుర్తి వాణి, జనగామ : దొరలు,భూస్వాముల పెత్తందారీ దోపిడీకి వ్యతిరేకంగా పేదలు, రైతుల పక్షాన నిలిచి పోరాడిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట విప్లవ యోధుడు నల్ల నర్సింహులు శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.అక్టోబర్ 2న జనగామ జిల్లా కేంద్రంలోని బతుకమ్మ కుంట ఆవరణలో శత జయంతి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా సుందర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఏల సుందర్‌ను ఉత్సవాలకు హాజరై విజయవంతం చేయాలని కోరుతూ నిర్వాహకులు ఆహ్వానించారు. నల్ల నరసింహులు శతజయంతి ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్ చింతకింది అరుణ,మాచర్ల సారయ్య,వైస్ చైర్మన్ & పాలకుర్తి మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు,దేవసాని కృపాకర్, కవిత,రచయిత మాన్యపు భుజేందర్ ,ఏల యాదగిరి తదితరులు ఉన్నారు.



# పాలకుర్తిలో నీటి సంరక్షణ నిర్మాణాలకు స్థలాల పరిశీలన

**పాలకుర్తి, పాలకుర్తి వాణి:** భవిష్యత్ తరాల తాగు, సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని, భూగర్భ జలమట్టాన్ని పెంచేందుకు గ్రామీణ ప్రాంతాల్లో వర్షపు నీటి నిల్వ (వాటర్ హార్వెస్టింగ్) నిర్మాణాలను యుద్ధప్రాతిపదికన చేపట్టనున్నట్లు ఎంపీడీఓ వేదవతి తెలిపారు. మంగళవారం పాలకుర్తిలోని పలు ప్రాంతాల్లో అడిషనల్ డీఆర్‌డీఓ తో కలిసి అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఎంపీడీఓ మాట్లాడుతూ... ఈ ఏడాది వర్షపాతం గణనీయంగా తగ్గడం వల్ల భూగర్భ జలమట్టాలు పడిపోయాయని, వచ్చే ఏటికి నీటి ఎద్దడి మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఎదురయ్యే నీటి సమస్యను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఇంకుడు గుంతలు (సోక్ పిట్స్), బోరు బావుల రీఛార్జ్ నిర్మాణాలు, చెరువుల పూడికతీత మరియు తవ్వకం పనులను తక్షణమే చేపడుతున్నట్లు వెల్లడించారు. అడిషనల్ డీఆర్‌డీఓ, మిషన్ భగీరథ డివిజనల్ ఇంజనీర్ (డీఈ), అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ), ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, ఈసీ, స్థానిక సర్పంచ్, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




# సహపంక్తీ భోజనంలో మున్సిపల్ చైర్ పర్సన్

**పాలకుర్తి వాణి, జనగామ :** జనగామ మున్సిపాలిటీలో నూతనంగా కొనుగోలు చేసిన 16 చెత్త సేకరణ ఆటోల మున్సిపల్ ఛైర్ పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ సిబ్బంది, కౌన్సిలర్లు అధికారులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఛైర్ పర్సన్ అందరితో కలిసి ఒకే పంక్తిలో కూర్చొని భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "మనమంతా ఒక కుటుంబం. జనగామ అభివృద్ధి కోసం అధికారులు, కౌన్సిలర్లు, సిబ్బంది అందరం కలిసి కట్టుగా పని చేయాలి. ఈ సహపంక్తి భోజనం మనలో ఐక్యతను మరింత పెంచుతుంది" అని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్, కమిషనర్, కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వరి కోత యంత్రా అద్దె ఛార్జీలపై సమీక్ష

**వ్యవసాయ, రవాణా శాఖల సమన్వయ సమావేశం**



**జనగామ, పాలకుర్తి వాణి:** మంగళవారం వరి సేకరణ, పంట కోతల సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని వరి కోత యంత్రాల (హార్వెస్టర్ల) గంట అద్దె ఛార్జీల నిర్ణయంపై వ్యవసాయ శాఖ, రవాణా శాఖ అధికారులు, హార్వెస్టర్ యజమానుల మధ్య సమావేశం నిర్వహించారు. రైతుల ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తూ, రైతులకు ఎలాంటి ఇబ్బంది లేదా నష్టం కలగకుండా, వారికి అనుకూలంగా ఉండే విధంగా హార్వెస్టర్ల అద్దె ఛార్జీలను నిర్ణయించాల్సిన అవసరాన్ని అధికారులు సూచించారు. అదే సమయంలో హార్వెస్టర్ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలు, నిర్వహణ ఖర్చులు, ఇతర అంశాలను కూడా పరిగణనలోకి తీసుకుని పరస్పర అవగాహనతో నిర్ణయానికి రావాలని చర్చించారు. హార్వెస్టర్ యజమానులు మాట్లాడుతూ.. వరి కోత యంత్రాలను ప్రధానంగా వ్యవసాయ అవసరాల కోసం మాత్రమే వినియోగిస్తున్నందున, వీటిపై కమర్షియల్ పన్ను కాకుండా పన్ను మినహాయింపు (టాక్స్ ఎగ్జెంప్షన్) కల్పించాలని అధికారులను కోరారు. హార్వెస్టర్ల నిర్వహణకు సంబంధించిన ఖర్చులు, రైతులకు అందిస్తున్న సేవలను దృష్టిలో ఉంచుకుని పన్ను మినహాయింపు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పంట కోత సమయంలో ధాన్యం నష్టం జరగకుండా, నాణ్యమైన రీతిలో కోత పూర్తయ్యేలా హార్వెస్టర్ల సాంకేతిక ప్రమాణాలను సక్రమంగా నిర్వహించడంపై సమావేశంలో చర్చించారు. ముఖ్యంగా యంత్రాల RPM (స్పీడ్), ఫ్యాన్ బ్లేడ్లు, మోటార్ సెట్టింగ్స్ తదితర అంశాలను పంటకు అనుగుణంగా సరైన స్థాయిలో ఉంచాలని సూచించారు.

# ఏఐఎన్పీఎస్ఈఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా రఘునందన్



**పాలకుర్తి వాణి, జనగామ :** ఆల్ ఇండియా న్యూ పెన్షన్స్ స్కీం ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఏఐఎన్ పిఎస్ ఈఎఫ్ ) జాతీయ ప్రధాన కార్యదర్శిగా జనగామ పౌరసరఫరాల శాఖ ఎన్ ఫోర్స్ మెంట్ డిప్యూటీ తహసీల్దార్ మాచన రఘునందన్ నియమితులయ్యారు. ఈ మేరకు ప్రకటనలో విడుదల చేశారు. ఏఐ ఎన్ పిఎస్ ఈ ఎఫ్ జాతీయ అధ్యక్షుడు మంజీత్ సింగ్ పటేల్ తన ను నియమించినట్లు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఒకటే పింఛన్ విధానం అమలులో ఉండాలని తెలిపారు. కోటి మంది పైగా ఉద్యోగులు న్యూ పెన్షన్స్ స్కీమ్ రద్దు కోసం న్యూ పెన్షన్స్ స్కీం క్విట్ ఇండియా పేరిట సామాజిక మాధ్యమంలో తమ గళం వినిపిస్తున్నారని తెలిపారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341